ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయయ వార్తలు

తేదీ: 19.07.2024 సమయం: 13.10. గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, ముఖ్యమైన దేవాలయాల్లో మంత్రులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

2. పాలమూరు చేవెళ్ల ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఇవ్వాలన్న డిమాండ్ పై తాము త్వరలోనే ఉద్యమం చేపడతమని సీపీఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి అన్నారు.

3. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల కారణంగా రాష్ట్రంలో అర్హులైన పలువురు రైతులు రుణమాఫీ అందక ఇబ్బంది పడుతున్నారని BRS కార్యనిర్వాహక అధ్యక్షులు కె. తారక రామారావు ఆరోపించారు.

4. రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కరిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్ హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు.

**పొన్నం ప్రభాకర్- ఆషాడ బోనాలు**

రాష్ట్ర ప్రభుత్వం ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సావాల కోసం ఇప్పటికే హైదరాబాద్ నగర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చెక్కుల పంపిణీ పూర్తయ్యాయని చెప్పారు. ఈసారి 10 శాతం అదనంగా దేవాలయాలకు నిధులు కేటాయించినట్టు తెలిపారు. హైదరాబాద్ , సమీపంలోని ముఖ్యమైన దేవాలయాలకు మంత్రులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు. గతంలో అధికారులు మాత్రమే పట్టు వస్త్రాలు సమర్పించేవారని , ఈసారి ప్రజల సహకారంతో ఉత్సవాలు నిర్వహిస్తూనే మంత్రులను భాగస్వామ్యం చేసినట్టు తెలిపారు. ఈనెల 28వ తేదీన దేవాలయాల వారిగా పట్టు వస్త్రాలు సమర్పించే మంత్రుల వివరాలను వెల్లడించారు. లాల్ దర్వాజా సింహవాహిని ఆలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు , చార్మినార్ భాగ్య లక్ష్మి ఆలయంలో కోమటి రెడ్డి వెంకట రెడ్డి సమర్పిస్తారని పేర్కొన్నారు.

(పీఎన్)

**చాడ వెంకట్ రెడ్డి-పాలమూరు**

పాలమూరు చేవెళ్ల ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఇవ్వాలన్న డిమాండ్ పై తాము త్వరలోనే ఉద్యమం చేపడతమని సీపీఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి అన్నారు. కరీంనగర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీల గురించి రాష్ట్ర ఎంపీలు మాట్లాడి అమలు చేసేలా చూడాలన్నారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం కేంద్ర మంత్రులు బండి సంజయ్ , కిషన్ రెడ్డి మాట్లాడాలని అన్నారు. సింగరేణి పరిధిలోని గనులను ప్రైవేటు వ్యక్తులకు వేలం వేయడం సరికాదని ,ఇది పరోక్షంగా సింగరేణిని ప్రైవేటీకరణ చేయడమేనని విమర్శించారు. రైతు రుణమాఫీని స్వాగతిస్తున్నామన్న చాడ వెంకట్ రెడ్డి ఇబ్బందులు, షరతులు లేకుండా అందరికీ రుణమాఫీ

వర్తింపజేయాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతుబంధు స్థానంలో 15వేల రూపాయలు చొప్పున రైతు భరోసా ఇవ్వాల్సిందని డిమాండ్ చేశారు.

(పిటిసి, కరీంనగర్ జిల్లా)

**ఋణ మాఫీ-BRS:**

రాష్ట్రంలో అర్హులైన రైతులు ఎంతో మంది రుణమాఫీ అందక ఆవేదన వ్యక్తం చేస్తున్నారని BRS కార్యనిర్వాహక అధ్యక్షులు K తారక రామారావు ఆరోపించారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల కారణంగా వారికి ఋణ మాఫీ అందలేదని ఆరోపించారు. అర్హులైన ఎంతో మంది రుణమాఫీ అందక ఆందోళనలో ఉంటే సంబురాలు ఎందుకు చేస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. రెండు సీజన్లు గడచినా ఇంకా రైతు భరోసా కార్యక్రమం మొదలు పెట్టలేదని ఆరోపిచారు. కౌలు రైతులకు ఇస్తానన్న 15 వేల రూపాయిలు ఇవ్వలేదని , రైతు కూలీలకు ఇస్తామన్న 12 వేల రూపాయిలు అమలుచేయలేదని ఆక్షేపించారు. ఇంతకాలం రైతుల దృష్టి మళ్ళించినా ప్రభుత్వం ఇప్పుడు నిధులను మళ్ళించిందని ఆయన ఆరోపించారు. ఇలా ఉండగా, రుణాలున్న రైతుల్లో 30 శాతం మందికి కూడా రుణ మాఫీ చేరలేదని BRS శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ లో సహచర శాసనసభ్యులు పలువురితో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన లెక్కల పరంగా 20 శాతం మాత్రమే నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెసు పార్టీ రైతులకు గోరంత చేసి కొండంత చెబుతున్నదని ఆరోపించారు.

---MSL

**మంత్రులు-పెద్దపల్లి, కరీంనగర్ పర్యటన**

రైతు భరోసా పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఈ ఉదయం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు లో అయిల్ ఫాం

ఫ్యాక్టరీని మంత్రులు ప్రారంభించారు. అనంతరం రైతులతో నిర్వహించిన ముఖాముఖీలో పాల్గొని రైతు భరోసాపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ మధ్యాహ్నం కరీంనగర్ లోని వి - కన్వెన్షన్ లో రైతు భరోసా కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రె ,డ్డి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తుమ్మల నాగేశ్వర రావు లు పాల్గొని రైతుల నుండి రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ చేయనున్నారు.

(పీటీసీ, కరీంనగర్)

**పీఎం శ్రీ పథకం- బైట్**

దేశ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఈ పథకానికి ఎంపికైంది. ఈ పథకం ద్వారా తమ పాఠశాల మౌలిక వసతులు పెరుగుతాయని ఉపాధ్యాయులు ఎనిమిదో తరగతి చదువుతున్న భావజ్ఞ చెప్పారు. ఈ పథకం గురించి భావజ్ఞ ఆకాశవాణితో మాట్లాడుతూ

బైట్ (భావజ్ఞ)

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

**బాసర- గురు పూర్ణిమ ఉత్సవాలు**

నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో వ్యాస గురుపౌర్ణమి ఉత్సవాలు ఈ రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అంకురార్పణ  కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్సవాలు ప్రారంభించారు. ఆలయంలో అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

(పిటిసి నిర్మల్ జిల్లా)

**వర్షాలు-సీఎస్**

రాష్ట్రంలో భారీవర్షాలు, వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. వర్షం , వరదలపై నిన్న రాత్రి అధికారులతో టెలీకాన్ఫరెన్సులో సమీక్షించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీజీపీ, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా తదితరుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆదేశాలు జారీ చేశారు. వరద నీటి వల్ల మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు , కాలువలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని శాంతికుమారి టెలికాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించారు. సహాయ, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి హైదరాబాద్ నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందించేందుకు అయినా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భారీ వర్షాలు , వరదల కారణంగా సహాయక చర్యల్లో పాల్గొనాలని పోలీసు బలగాలను ఆదేశించినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు.

(పీఎన్)

**వాతావరణ శాఖ**

కాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న నాలుగు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాలకు ఐఎండీ రెడ్ హెచ్చరిక జారీ చేసింది. ఈరోజు ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాది కొత్తగూడెం జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రెడ్ హెచ్చరిక జారీ చేసింది. కరీంనగర్ , భూపాలపల్లి, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

(డెస్క్)

**ఖమ్మం-వర్షాలు**

ఖమ్మం జిల్లా అంతటా గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సత్తుపల్లి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో పలు గ్రామాల్లోని చెరువులు , కుంటల్లోకి వరద చేరింది. బేతుపల్లి చెరువు నీటిమట్టం 16 అడుగులకు గాను 16.5 అడుగులకు చేరడంతో అలుగు పోస్తోంది. సత్తుపల్లి జేవీఆర్ ఓసీ , కిష్టారం ఓసీల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. ఓసీల్లో చేరిన నీటిని మోటార్ల సాయంతో తొలగిస్తున్నారు.
(PTC, KMM )

**భద్రాద్రి-వర్షాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాజెక్టులకు వరద నీరు చేరుతు ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
(పీటీసీ, Bhadradri Kothagudem)

కొత్తగూడెం-ముంపు

కాగా జిల్లాలోని అశ్వారావుపేట మండలం, నారాయణపురం పెద్దవాగు వరద నీటిలో నిన్న చిక్కుకున్న 30 మంది కూలీలను క్షేమంగా బయటకు తీసుకొచ్చారు. ఈ సంఘటనకు సంబంధించి రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హైదరాబాద్ నుంచి కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకుంటున్నారు.

(భద్రాద్రి కొత్తగూడెం)

మంచిర్యాల-వర్షాలు

మంచిర్యాల జిల్లాలో పలుచోట్ల నిన్నటి నుండి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా భిమారంలోని 63 వ జాతీయ రహదారి పై వరద

నీరు ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.        జిల్లాలో 349.3 మిలిమిటీర్ల వర్షపాతం నమోదైంది.

(పిటిసి, మంచిర్యాల జిల్లా)

**కాగజ్ నగర్ -వర్షం**

ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ డివిజన్లో నిన్న రాత్రి కురిసిన వర్షానికి డివిజన్ లోని పలు మండలాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగజ్ నగర్ మండలంలో 17 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో పాటు పాఠశాలలో వరద నీరు వచ్చి చేరింది.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

**రాజన్న సిరిసిల్ల  -వర్షం**

రాజన్న సిరిసిల్ల  జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి వర్షం కురిసింది. రుద్రంగిలో అత్యధికంగా 8.8 మిల్లీ మీటర్ల వర్షం కురవగా.. చందుర్తిలో 2.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

(పీటీసీ సిరిసిల్ల)

**ఎల్లంపల్లి**

నిన్నటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మంచిర్యాల జిల్లా లో జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయం నీటి నిలువ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా ప్రస్తుతం 5.2224 టీఎంసీలు ఉంది.        జలాశయానికి 2488 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా.. ఔట్ ఫ్లోగా 331 క్యూసెక్కుల నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీరూ, మిషన్ భగీరథ పథకాల కోసం వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

(పిటిసి, మంచిర్యాల జిల్లా)

**సిరిసిల్ల-బతుకమ్మ చీరలు**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో 2023లో బతుకమ్మ చీరలు నేసిన కార్మికుల వివరాలు అందించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడి మిట్టకోల కోళ్ల సాగర్ తెలిపారు. బతుకమ్మ చీరలు నేసిన నేతకార్మికులకు కూలి సర్దుబాటు లో భాగంగా 10 శాతం యారన్ సబ్సిడీని అందిస్తున్నాట్లు తెలిపారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు పొందిన ఎస్ఎస్ఐ యూనిట్లు , మ్యాక్స్ సంఘాల యజమానులు వారి వద్ద బతుకమ్మ చీరలు నేసిన కార్మికుల వివరాలు అందించాలని కోరారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)